క్లుప్తంగా

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు



రంగరాయపురంలో ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు

బొబ్బిలి: మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని రంగరాయపురంలో సోషల్ వెల్ఫేర్‌కు చెందిన స్థలాన్ని కొంతమంది గ్రామస్తులు ఆక్రమించుకుని, నిర్మాణాలు చేపడుతుండటాన్ని గమనించిన తహసీల్దార్ ఆ ప్రాంతానికి సోమవారం వెళ్లి, ఆక్రమణదారులను హెచ్చరించారు. స్థానిక వీఆర్‌వోను, ఆర్‌ఐను అప్రమత్తం చేసి, ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేసిన వైఎస్సార్ సీపీ నేత వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: మండలంలోని పిరిడి గ్రామంలో వేంకటేశ్వరాలయ పునర్నిర్మాణానికి వైఎస్సార్ సీపీ నేత శంబంగి వేణుగోపాలనాయుడు సోమవారం భూమిపూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్టి పూజలు



రాజాం సిటీ: గాయత్రి ఆలయం వద్ద హోమం చేస్తున్న భక్తులు

బొబ్బిలి: స్థానిక గొల్లపల్లి బైపాస్ రోడ్డులోని దాడితల్లి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు సోమవారం నిర్వహించారు. పురోహితులు పిండిప్రోలు మణికుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.
రాజాం సిటీ: మండలంలోని కంచరాం, కొండంపేట, మొగిలివలస గ్రామాలతో పాటు రాజాం పట్టణంలోని పలు వీధుల్లో సుబ్రహ్మణ్య షష్టి పూజలు సోమవారం చేశారు. ఆలయాలకు చేరుకున్న భక్తులు, ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు.

రూ.10 లక్షలతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు



కుళాయి ట్యాప్ తిప్పి, ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగులు

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామంలో ప్రజల తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండు ఆర్వో ప్లాంట్లను ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం ప్రారంభించారు. సంకిలి దగ్గరున్న ఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం యాజమాన్యం వీటిని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రామంలోని దళితవాడలో ఒకటి, బీసీ వీధిలో మరొక ప్లాంట్ ఏర్పాటు చేయగా ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.5 లక్షలు వెచ్చించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్ బి.పట్టాభి, సంకిలి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు ఆర్.కృష్ణారావు, వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

రాజాం సిటీ: మండలంలోని కంచరాం గ్రామంలో పూర్ణపుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం సోమవారం చేపట్టారు. పరిసర గ్రామాలకు చెందిన 12 వేల మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ తిరువీధి నిర్వహించారు.

గ్రామసభ

రాజాం: మండలంలోని శ్యాంపురంలో గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌పై చర్చించారు. పంచాయతీలో 2022–23వ ఆర్థిక సంవత్సరంలో జరిగిన రూ.44 లక్షల విలువైన ఉపాధి హామీ పథకం పనులతో పాటు సంక్షేమ పథకాల నిధులపై ఆడిట్ నిర్వహించినట్లు డీఆర్‌పీ సత్యనారాయణ తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో 14 పనులు, పీఆర్‌లో రూ.8 లక్షల విలువైన పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ ఎన్.చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



మహిళకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే జోగులు



కొట్టక్కిలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు

రేగిడి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సోమవారం మండలంలోని సంకిలి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, అందుకే ఆయన ఓ వైపు ప్రతీ గ్రామం, పట్టణం, నగరం అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నారని, మరోవైపు అన్ని వర్గాల్లోని ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. జగనన్న హయాంలో మేలు జరగని ఇల్లు లేదన్నారు. ప్రతీ ఇంటికి ఏదో ఒక పథకం రూపంలో మేలు జరుగుతోందన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు ఇవ్వడం జరుగుతోందని, ఇప్పటివరకు ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఒకప్పుడు టీడీపీ హయాంలో ఏ పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా అప్పటి జన్మభూమి కమిటీల సిఫార్సులు లేనిదే వచ్చేవి కావన్నారు. ఇప్పుడు అర్హత ఉంటే చాలు అని, అభివృద్ధి పని, పథకాలు మంజూరవుతున్నాయన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు వచ్చి, చేరుతున్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలు చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా కలిసి లేనిపోని ఆరోపణలు చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. అప్పటి టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టి.అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వి.జగన్మోహనరావు, మండల విప్ ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు బి.పట్టాభి, సంకిలి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు ఆర్.కృష్ణారావు, కె.శ్రీనివాసరావు, జి.రమణ, ఎంపీడీవో శ్యామలాకుమారి, ఏపీఎం గోవిందరావు, ఏపీవో హరనాధరావు, ఏవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యం: ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: పేదల ముఖాల్లో చిరునవ్వే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కొట్టక్కి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రూ.8 లక్షల విలువైన పంచాయతీ నిధులతో రోడ్లు, కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఇంటింటికీ వెళ్లిన ఆయన ఎలా ఉన్నారు.. అని పలకరించుకుంటూనే ప్రభుత్వ పాలన ఎలా ఉంది.. సంతోషంగా ఉన్నారా అని అడిగారు. ఈ క్రమంలో ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా ప్రజలకు చేసిన మేలు వివరించారు. పలువురు గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల మేనిఫెస్టోలోని దాదాపు 99 శాతం హామీలు నెరవేర్చడంతో పాటు సభలు, సమావేశాలు, సదస్సుల్లో ప్రజలకు ఇచ్చిన మరెన్నో హామీలను సీఎం జగనన్న నెరవేర్చారని, రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేయనంత మేలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు దిట్టని విమర్శించారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో లక్షలాది మంది పొదుపు మహిళలు బ్యాంకుల దృష్టిలో డిఫాల్టర్లుగా మారారని, చంద్రబాబు చేసిన మోసాల్లో ఇదొకటన్నారు. 2014లో అధికారం కోసం నాడు మహిళలు తీసుకున్న రుణాలు, బంగారు ఆభరణాలు విడిపించి ఇస్తామని నమ్మబలికి తీరా అధికారం వచ్చాక రుణమాఫీ, బంగారం ఊసే లేకుండా చేశారన్నారు. ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేశారని, మరోసారి టీడీపీని నమ్మవద్దన్నారు. ఇదే సంక్షేమం, అభివృద్ధి కావాలంటే రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు, జెడ్పీటీసీ ఎ.సరస్వతి, ఎంపీపీ ప్రతినిధి ఎస్.వేణుగోపాలనాయుడు, పార్టీ మండల కన్వీనర్ ఎ.లక్ష్మంనాయుడు, ఎంపీటీసీ రమణమ్మ, తహసీల్దార్ సులోచనారాణి, ఎంపీడీవో రమామణి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రానికి మేలు



రేగిడి: తోకలవలసలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం చాలా చురుగ్గా జరుగుతోంది. జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో గ్రామాలు, పట్టణాలు, నగరాలు హోరెత్తుతున్నాయి. ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సోమవారం పార్టీ శ్రేణులంతా ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా జగనన్న సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రానికి, రాష్ట్రంలోని ప్రజలందరికీ మేలు అని, గతంలోని టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకున్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. మేలు జరిిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటేసి, గెలిపించాలని కోరగా, జగనన్నే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపింది.

– సాక్షి నెట్‌వర్క్



బాడంగి: వీరసాగరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డు వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు



రామభద్రపురం: రొంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల బోర్డు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సరస్వతి, తదితరులు

స్వయంశక్తి సంఘాలు గ్రేడ్-ఏలో ఉండాలి

రేగిడి: స్వయంశక్తి సంఘాలు గ్రేడ్-ఏలో ఉండాలని ఏరియా కో-ఆర్డినేటర్ ఎ.చిరంజీవి సూచించారు. సోమవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో సీసీలు, సీఎఫ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను శతశాతం రికవరీ చేయాలని తెలిపారు. వీవోఏలు ఫండింగ్ విషయంలో తప్పులు జరిగితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఎం బి.గోవిందరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.సుభాషిణి, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సమస్యల పరిష్కారం

తెర్లాం: జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం ద్వారా వెలుగులోకి వచ్చిన ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అప్పారావు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరైన ఆయన పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను ఆయన స్వీకరించి, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రజాసమస్యను సంబంధిత అధికారికి బదిలీ చేసి, వెంటనే ఆ సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకపోతే ఆ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదోనన్న విషయం కూడా దరఖాస్తుదారుకు తెలియజేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు.

పేదలకు 'ఆరోగ్యశ్రీ' గొప్ప వరం

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి

రామభద్రపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు గొప్ప వరమని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద అర్హులైన వారికి రూ.10 లక్షల వరకు వైద్య ఖర్చులు భరించిన ప్రభుత్వం ఇప్పుడు ఆ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వారు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పేదవానికి మెరుగైన వైద్యం మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులందరికీ కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమామణి, వైద్యాధికారులు ఏఎల్‌జి శిరీష, స్వప్న, ఎంఈవో తిరుమలప్రసాద్, ఈవోపీఆర్‌డీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: ఆరోగ్యశ్రీ పథకంలో తీసుకువచ్చిన మార్పులపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి సూచించారు. సోమవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల విలువైన కార్పొరేట్ వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో అప్పారావు, తెర్లాం పీహెచ్‌సీ వైద్యుడు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టీవీ ద్వారా మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు సోమవారం వీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇదివరకు ఉన్న ఆరోగ్యశ్రీ లబ్ధిని రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంచిందని, దీంతో పాటు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం చేయించుకునేందుకు మరిన్ని వ్యాధులను పథకంలో చేర్చిందన్నారు. దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, సీహెచ్‌సీ వైద్యాధికారులు జి.శశిభూషణరావు, ఆర్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



రామభద్రపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని, తిలకిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, జెడ్పీటీసీ సరస్వతి



తెర్లాం: ఆర్‌బీకేలో టీవీలో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవాన్ని తిలకిస్తున్న ఎంపీపీ ఉమాలక్ష్మి, అధికారులు

పేదలకు 'పట్టా'భిషేకం



తెర్లాం: కూనాయవలసలో ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం: మండలంలోని కూనాయవలస గ్రామంలో అర్హులైన వారికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు చేతులమీదుగా ఇళ్లస్థలాలకు సంబంధించిన పట్టాలు ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, వారు వారి సొంతగృహంలో ఉండేలా చేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.విజయబాబు, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీపట్టా భూములకు సంపూర్ణ హక్కులు..



బొబ్బిలి: డీపట్టా భూముల రైతుల బయోమెట్రిక్ తీసుకుంటున్న తహసీల్దార్ రాజేశ్వరరావు

బొబ్బిలి: డీపట్టా భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలోని రంగరాయపురంలో 20 ఏళ్ల క్రితం డీపట్టా భూములు పొందిన రైతులకు ఆ భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ తహసీల్దార్ డోల రాజేశ్వరరావు రైతుల బయోమెట్రిక్ సోమవారం తీసుకున్నారు. మండల వ్యాప్తంగా 19 గ్రామాల్లో అర్హులున్నారని, మొత్తం 165 మంది రైతులకు 122.60 ఎకరాల భూమిని 22–ఏ రికార్డుల నుంచి తప్పించి, వారికి హక్కులు కల్పించినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కల్యాణ చక్రవర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



రేగిడి: తునివాడ ఆర్‌బీకేలో రైతులకు ధాన్యం ట్రక్కు షీట్లు అందిస్తున్న ఏవో మురళీకృష్ణ



బాడంగి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రేగిడి: మండలంలో ఇప్పటివరకు వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏవో మురళీకృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని తునివాడ, అంబఖండి, ఉంగరాడ, చాటాయివలస గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై ఆయన ఆరా తీశారు. 4,100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా చేసుకున్నామని, అగ్రికల్చర్ అసిస్టెంట్లు గ్రామాల్లోకి వెళ్లి, రైతులు విక్రయానికి సిద్ధం చేసిన ధాన్యాన్ని పరిశీలించి, ట్రక్కు షీట్లు అందిస్తున్నామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లోకి సకాలంలో నగదు వచ్చి, చేరుతుందన్నారు.

బాడంగి: మండల కేంద్రంలోని సోమేశ్వర సహకార సంఘం ఆధ్వర్యంలో సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు ఇటీవల మిచౌంగ్ తుపాను వర్షాలకు తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యాన్ని ఎమ్మెల్యే వద్దకు తీసుకువచ్చి, వీటిని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వీటిని కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, అయితే వాటిని వేరేగా ఒక బస్తాలో భద్రపరచాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రఫీజాన్, ఎంపీడీవో ఆంజనేయులు, ఏవో శిరీష తదితరులు ఉన్నారు.

యథావిధిగా అంగన్‌వాడీ కేంద్రాల సేవలు



మెంటాడ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

రేగిడి/మెంటాడ: మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలు యథావిధిగా జరుగుతున్నాయి. అంగన్‌వాడీల సమ్మె కారణంగా కేంద్రాల్లో విధుల నిర్వహణకు సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం రేగిడి మండలంలోని తోకలవలస, రేగిడి, చాటాయివలస, అంబఖండి, వండానపేట తదితర గ్రామాల్లోని కేంద్రాలను తెరిపించి, లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించామని ఎంపీడీవో శ్యామలకుమారి తెలిపారు. ఇదిలా ఉండగా, మెంటాడ మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఉన్న 54 అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి, యథాతథంగా కార్యకలాపాలు కొనసాగించారు.

సంతకవిటి: మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ఎంపీడీవో రవికుమార్ సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాలను పక్కాగా తెరవాలని, లబ్ధిదారులకు భోజనం సక్రమంగా పెట్టాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి రఘునాథాచారి, ఈవోపీఆర్‌డీ పుష్పాంజలి, ఎంఈవోలు శాంతకుమారి, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

రాజాం:

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి గణిత క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకున్న డోలపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాలలో సోమవారం అభినందించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు పి.పురుషోత్తం, సీహెచ్ హర్షవర్ధన్‌లకు జ్ఞాపికలు ప్రదానం చేసి, వారి గణిత ప్రతిభను ఉపాధ్యాయులు ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ, గణిత ఉపాధ్యాయులు గోవిందరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి, అభినందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి

వంగర: గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలని తహసీల్దార్ డి.ఐజాక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరువాడ యూనిట్ కింజంగి క్లస్టర్‌లో సాగుచేసిన ప్రకృతి వ్యవసాయ పంటల ప్రదర్శన సోమవారం చేపట్టారు. ఆరోగ్యకరమైన ఈ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీటీ బి.సుందరరావు, ఏవో ఎల్.త్రినాథ్, ఏపీఎంలు ఎం.చక్రపాణి, టి.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

22న మెగాజాబ్ మేళా

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీన మెగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హెటిరో, అపోలో, మెడీప్లస్, డెక్కన్, కోజెంట్ తదితర 9 రకాల కంపెనీలతో పాటు ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగాల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.